ప్రభాత
PRABHATA SURYA
సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

హైదరాబాద్
9-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 97

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# పెట్టుబడుల సునామీ!

## రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

తెలంగాణ రైజింగ్

అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

- ఫ్యూచర్ సిటీలో వంతారా జూపార్క్ ఏర్పాటు
- ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం
- విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం




2లో

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,(ప్రభాత సూర్య): పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని




### హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

- ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలజీలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచేందుకు కలసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




### అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష**


**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా

మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా

## వందేమాతరం

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
- అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది
- బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ

వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం



2లో

## రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

### అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన

### రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

- రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
- రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,(ప్రభాత సూర్య): రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.



### వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

- ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే
- అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా
- నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతిక ప్రగతి సాగింది
- లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం

### నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు

మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం

రాజ్యసభలోపౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు

2లో

### ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

- వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన
- కొన్ని కంపెనీలు రాష్ట్రాని వీడాయి
- ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం
- ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు

# అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు.


## రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది..

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

న్యూఢిల్లీ,డిసెంబర్8(ఆర్ఎన్ఎ): ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు.





# పెట్టుబడుల సునామీ!

రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ, ఆర్థిక సదస్సు కోసం దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. రేపటి సమిట్ కోసం ఇంకా పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలి వస్తున్నారు. . భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఈ సమిట్ లో అంచనా కు మించి తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు చేసుకుంది. సోమవారం ఒక్క రోజే రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు.

## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు.

## ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం.

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

**న్యూఢిల్లీ,(ప్రభాత సూర్య):** దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమాతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు.

## వందేమాతరంపై ఇప్పడే ఎందుకు చర్చ?

**న్యూఢిల్లీ,(ప్రభాత సూర్య):** దేశానికి స్వాతంత్యం÷-ర వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం లోక్‌సభ లో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు. అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని ప్రతి అణువులో వందేమాతరం ఉందని, మరి దాని గురించి చర్చించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గురించి చర్చిస్తోందని ఆమె ఆరోపించారు.

# "విద్యా వికాస్" ఉపకార వేతనాలు పంపిణీ

## జీవితాలను మార్చేది చదువేనని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంఈఓ గోలి శ్రీనివాస్





**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 08(ప్రభాత సూర్య):** జీవితాలను మార్చేది చదువేనని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సంస్థాన్ నారాయణ పురం ఎంఈఓ గోలి శ్రీనివాస్ ఉద్బోధించారు. భారత్ వికాస పరిషత్ కొమరం భీమ్ శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపురంలోని జేవియర్ స్కూల్ లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రూ.5000 చొప్పున 8 కుటుంబాలకు విద్యా వికాస్ ఉపకార వేతనాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, విద్యార్థికి లక్ష్యం, క్రమశిక్షణ ముఖ్యమని తెలిపారు. భారత్ వికాస పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేందర్ మాట్లాడుతూ, వివిధ కారణాలతో తండ్రులను కోల్పోయిన 600 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఏడాదికి రూ 5000 చొప్పున విద్యా వికాస్ ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. భారత్ వికాస పరిషత్ ద్వారా స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులకు సంస్కారం, సేవ నేర్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఏటా 2500 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, విద్యార్థులకు వీల్ చైర్స్ అందిస్తున్నామని, రోగులకు చౌక ధరలో జెనరిక్ ఔషధాలు సరఫరా చేస్తున్నామని, డయాగ్నస్టిక్స్ పరీక్షలు చేయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి కొమరం భీమ్ శాఖ అధ్యక్షుడు చికూరి వెంకటేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చిమిరియాల మాజీ సర్పంచి స్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాటు గుర్తు ఓటు వేసి... దీటి విజయ-రాజును గెలిపించాలి..

## ప్రచారంలో పాల్గొన్న టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్

**బెజ్జెంకి, డిసెంబర్ 08(ప్రభాత సూర్య):** సిద్దిపేట జిల్లా , బెజ్జెంకి మండలం , దాచారం గ్రామంలో దీటి విజయ-రాజు (రజక) గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారిలు వారికి మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ...గ్రామం అభివృద్ధి చెందాలన్నా ఆదర్శ గ్రామంగా నిలవాలన్న అభివృద్ధి పథంలో నడవాలన్న యువతకు ప్రోత్సాహంగా నిలవాలన్న దీటి విజయ-రాజుకే మీ ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. మంచి వ్యక్తిని ఎన్నుకుంటే గ్రామం బాగు పడుతుందని అని అన్నారు. గ్రామ ప్రజలు గమనించి కష్టపడ్డ వారికే పట్టం కట్టాలని మీ అమూల్యమైన ఓటుతో విజయ-రాజు (బ్యాటు గుర్తు కు) ఓటు వేసి విజయ తీరాలకు చేర్చాలని అన్నారు. గత 20 సం,, చేదోడు వాదోడుగా మీ వెన్నంటే ఉంటూ కష్ట సుఖలలో పాలుపంచుకున్న దిటీ విజయ-రాజు ను అఖండ విజయంతో గెలిపించాలని గోపి రజక, విజయ్ లు కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రజక నాయకులు పాల్గొన్నారు...





# చిక్ మద్దూర్‌లో సర్పంచి అభ్యర్థి ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి ప్రచారం..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చిక్ మద్దూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వీరన్న గారి ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో గత రెండు పర్యాయాలు సర్పంచిగా గెలిచిన తమ కుటుంబం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు.అంతర్గత రోడ్లు డ్రైనేజ్ వీధి దీపాలు సీసీ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున గ్రామానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి,శ్రీశైలం,మాజీ ఉప సర్పంచి అనంత రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పథకం సాధించిన పంతంగి వేద గౌడ్

## మర్రిగూడ గ్రామానికి చెందిన పంతంగి గీత- లక్ష్మీపతి గౌడ్ కుమార్తె వేద గౌడ్ :

## మండల ప్రజలు వేదకు శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు

**మర్రిగూడ: డిసెంబర్ 8 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పంతంగి గీత - లక్ష్మీపతి గౌడ్ కుమార్తె పంతంగి వేద డిసెంబర్ 6, 7 తేదీలలో సంగారెడ్డి జిల్లా లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో కిక్ లైట్ విభాగం మరియు లైట్ కాంటాక్ట్ విభాగం రెండింటిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచి రెండు స్వర్ణ పతకాలు గెల్చుకుంది. పంతంగి వేద తెలంగాణ కిక్‌బాక్సింగ్ టీ%శీ% కోచ్ వై. రాజు వద్ద శిక్షణ పొందుతూ ఈ విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు , కోచ్ మరియు గ్రామస్థులు హర్షం వ్యక్త%శీ% చేశారు. రానున్న భవిష్యత్తు కాలంలో ఇంకా మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.



# మరోసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

## సర్పంచి అభ్యర్థి బ్యాగరి యాదగిరి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోని ముచ్చర్ల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తనను మరోసారి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. అయితే గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు.మరొక సారి అవకాశం ఇస్తే గ్రామాన్ని ఇంకా ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తా నని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కనుక గ్రామానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.తనను మరొక సారి గెలిపిస్తే గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా 6నెలలకు ఒక సారి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచి అభ్యర్థి బ్యాగరి యాదగిరి తెలిపారు.గ్రామాలలో పెన్షన్ రానివారికి పెన్షన్ ఇప్పించడం లాంటి అంశాలపై దృష్టి సారిస్తా అన్నారు.కావున ముచ్చర్ల గ్రామ ప్రజలు,విద్యావంతులు,యువకులు బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



# తక్షణమే జీవో విడుదల చేయాలి

## తుర్కయాంజాల్ ను ఎల్బీనగర్ జోన్ లో కలిపినట్లు అధికారికంగా ప్రకటించాలి

## బీజేపీ నేత కందాల బల్ దేవ్ రెడ్డి

**తుర్కయంజాల్,డిసెంబర్ 08, ప్రభాత సూర్య:** తుర్కయాంజాల్ సర్కిల్ ను ఎల్బీ నగర్ జోన్ లో కలుపుతున్నట్లు ప్రభుత్వం తక్షణమే అధికారికంగా జీవో విడుదల చేయాలని బీజేపీ నాయకుడు కందాల బల్ దేవ్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం తుర్కయంజాల్ సర్కిల్ పరిధి కోహెడ గ్రామంలో సంతకాల సేకరణ చేశారు.ఈ సందర్భంగా బల్ దేవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఏకపక్షంగా తుర్కయంజాల్ ను చార్మినార్ జోన్ లో కలపడం సరికాదన్నారు.ప్రజల నుంచి వ్యతిరేకత రాగానే ఎల్బీనగర్ జోన్ లో కలుపుతున్నట్లు నోటిమాటగా చెప్పారన్నారు.దీనిపై నమ్మకం లేదని,అధికారికంగా ఎల్బీనగర్ జోన్ లో కలుపుతూ జీవో విడదల చేయాలన్నారు.లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి,కొమిరిశెట్టి బిక్షపతి,గ్రామ నాయకులు గరిక భాస్కర్,దాచేపల్లి అమర్నాథ్ గుప్తా, కానుగుల నరసింహ,కానుగుల గోపాల్, సోమచంద్రశేఖర్ గుప్తా,ఎండి ఖాజాబీ,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిగూడెం లో ఎన్నికల ప్రచార వేగం పెంచిన కాంగ్రెస్ అభ్యర్థి భరత్

## ఇతర అభ్యర్థులతో పోలిస్తే ప్రచారంలో ముందంజలో భరత్



**వేములపల్లి డిసెంబర్ 08 ప్రభాత సూర్య:** మిర్యాలగూడ నియోజకవర్గం, వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి ఎలికేటి భరత్ ప్రచారాన్ని మరింత దూకుడుగా కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆశీర్వాదంతో గ్రామంలో పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ముందుకు సాగుతున్న భరత్, ప్రచారంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించారు. అనంతరం భరత్ గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, సేవ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు గ్రామ ప్రజల నుండి లభిస్తున్న మద్దతు ప్రచారానికి మరింత ఉత్సాహాన్నిస్తోందని భరత్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు 'ఉంగరం' గుర్తుపెట్టుకోవాలని ఆయన ఇంటింటా ప్రచారం ద్వారా కోరారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసిపోతూ, అభివృద్ధి పరమైన హామీలతో ముందుకు సాగుతున్న భరత్ ఇతర అభ్యర్థులతో పోలిస్తే ప్రచారంలో ముందంజలో ఉన్నారనే విశ్లేషణ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది...

# ఓవర్ లోడ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు ఓరుగంటి యాదయ్య



**తుర్కయంజాల్,డిసెంబర్ 08, ప్రభాత సూర్య:** ఓవర్ లోడింగ్,అక్రమ రవాణా చేస్తున్న వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (CPI )తుర్కయంజాల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టoY (MVI) సుశీల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఆర్టీవో శాఖ కార్యాలయం పరిధిలో ఓవర్ లోడింగ్ పేరుతో భారీ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతున్నదనీ, దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలడమే కాకుండా రహదారులపై మట్టి కంకరపడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ఇటీవల కాలంలో చేవెళ్లలో జరిగిన కంకర టిప్పర్ బస్సుపై బోల్తా పడి పదుల సంఖ్యలో ప్రాణ నష్టం జరిగిందని వారు తెలిపారు. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా వెంటనే అక్రమ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లు వాహన రిజిస్ట్రేషన్లు విషయంలో అవినీతి జరుగుతుందని,కొంతమంది మధ్యవర్తులు అధిక మొత్తంలో అవినీతి చేస్తూ,వారు లేకపోతే ఆర్టీవో కార్యాలయంలో పనులు జరగడంలేదని ప్రజలు చెప్తున్నారని అన్నారు.రవాణా వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తూ, అవినీతి అక్రమ కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై,వారికి సహకరిస్తున్న అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి శివకుమార్ గౌడ్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శి కాటమరాజు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు చేసిన సేవలే బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తాయి

## రాజ్ మల్లారెడ్డి సంగారెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజ మల్లారెడ్డి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామస్తులకు దగ్గరయ్యారు. జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి రామరాజును గెలిపించవలసిందిగా గ్రామస్తులను కోరారు. అయితే ఆయన గ్రామంలో గతంలో గ్రామానికి అనేక రకాల సేవలు అందించారు. పాఠశాల పిల్లలకు ఉచిత బ్యాగు, పుస్తకాల పంపిణీ, చెరువుకట్టకు ఇరువైపులా ఉన్న ముళ్లపోదలను తొలగించారు. స్వాతంత్ర దినోత్సవం రోజు పిల్లలకు క్రీడలను ఆడించి బహుమతులను ప్రధానం చేశారు. చందాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని యువత, మహిళలకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగలు ఇప్పించారు. గ్రామంలోని విద్యార్థులకు పాఠశాలకు వెళ్లేందుకు ఆటోను ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎవరైనా ఆడపడుచుల పెళ్లి జరిగితే వారికి ఉచిత పుస్తెమెట్టలు ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యరీత్యా సమస్యలు ఎదురైతే వారికి ఆర్థికంగా ఆదుకున్నారు. ఆ గ్రామంలో బీజేపీ పార్టీ అంటే ఏ ఒక్కరు లేని పరిస్థితి, కానీ నేడు ఆ గ్రామంలో బిజెపిని నిర్మాణం చేసి, అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీ బలంగా ఉన్న గ్రామంలో బిజెపి పార్టీని బలపడేటట్టు చేసి ఆ గ్రామంలో బీజేపీ సర్పంచి అభ్యర్థి గెలిచే స్థాయి వరకు నిర్మాణం చేశాడు రాజ మల్లారెడ్డి, నాయకుడంటే ఎలా ఉండాలనే దానికి నిర్వచనమే ఈయన, అందుకే గ్రామ ప్రజలు నేడు తను ప్రతిపాదించిన అభ్యర్థిని గెలిపించడం కోసం గ్రామమంతా తాతహలాడుతుంది. అంటే గ్రామస్తులు ఏకధాటిగా రామరాజును గెలిపించుకోవడం కోసం, తమ గ్రామ సమస్యల పరిష్కారం కోసం రాజ మల్ల రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థి గెలవడం ఖాయం అంటున్నారు. గ్రామ ప్రజలు. రాజ మల్ల రెడ్డి తను చేసిన సేవలను గుర్తించి గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే బిజెపి బలపరిచిన అభ్యర్థి రామరాజు కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన పత్రికాముకంగా గ్రామ ప్రజలకు విన్నవించారు.



## ఒక్క ఛాన్స్ ఇస్తే పైనంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కుక్కల మహేంద్ర

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుక్కల మహేంద్ర జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైనంపల్లి సర్పంచ్ గా ఒక్క ఛాన్స్ ఇస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామంలో అన్ని రహదారులు సిసి రోడ్లుగా మారుస్తానని స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందిస్తానని తెలిపారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగబండి శ్రీనివాసరావు చిట్లా భాస్కర్ రెడ్డి గ్రామ టిఆర్ఎస్ సిపిఎం నాయకులు వార్డు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ నవీన్ కి జాతీయ స్థాయి లో గోల్డ్ మెడల్






**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం గ్రామం కి చెందిన నవీన్ జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో గోల్డ్ మెడల్ దక్కింది. మొదటి నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రాఫి మరియు వివిడ్ ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో రెండురోజులు జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ గాంధారి జీవన విధానా శైలి మీద మదర్ అండ్ చైల్డ్ ఛాయాచిత్రం తీసిన ఫోటోకు ప్రముఖ ఫోటోగ్రాఫర్ శ్రీ నవీన్ జాతీయస్థాయి మొదటి బహుమతి, మేమిటో గోల్డ్ మెడల్ సాధించారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర ఒరిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 60 మందికి పైగా ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీ పడిన నవీన్ బహుమతి లభించడం విశేషం గతంలోనూ జాతీయస్థాయి పోటీల్లో నవీన్ నగదు పురస్కారాలు గెలుచుకున్నారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. విశాల బంగారం నేలకొండపల్లి ఎస్సై సంతోష్ నవీన్ ని అభినందించారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 08(ప్రభాత సూర్య):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సహకారంతో నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నారాయణపురం గ్రామ ఓటర్ మహాశయులకు విన్నపం. సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి.




## సమాఖ్య హక్కులను ఖూనీ చేసే, ఆహార భద్రత-విత్తన స్వావలంబనను దెబ్బతీసే మరో చట్టం

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



**తుర్కయంజాల్,డిసెంబర్ 08, ప్రభాత సూర్య:** కేంద్ర ప్రభుత్వం తెచ్చినటువంటి సీడ్ విత్తనాలు బిల్లు ఎలక్ట్రిసిటీ పత్రాలను తుర్కయంజాల్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద దగ్ధం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ విచ్చేసి మాట్లాడుతూ ప్రతిపాదిత చట్టాన్ని తీవ్రంగా ఖండిస్తూ,ఇది భారత విత్తన రంగంపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని పెంచి,ఆహార భద్రత, విత్తన స్వావలంబన, రాష్ట్రాల సమాఖ్య హక్కులను బలహీనపరు స్తుందని తెలిపారు. కాబట్టి దీన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరుతుంది. డ్రాఫ్ట్ బిల్లు విత్తన సరఫరాపై నియంత్రణను యంఎన్ సి లు మరియు కార్పొరేట్ల చేతిలో కేంద్రీకరించే ప్రమాదం ఉంది. కాంట్రాక్ట్ ఫార్మింగ్ చట్టం సాధించాలను కున్న లక్ష్యాన్నే ఇది మరో మార్గంలో సాధిస్తుందని ఎస్ కె ఎం భావిస్తోంది. ఇది పంటల నమూనాలను కార్పొరేట్ మార్కెట్ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చే అవకాశం ఉంది. మార్కెట్లో చవకగా,నాణ్యమైన విత్తనాలు సమయానికి లభించే విధంగా హామీ ఇచ్చే ఏ నిబంధన కూడా ఇందులో లేదు ఇది ఆహార భద్రత, రైతుల ఆర్థిక భద్రత,లాభదాయక వ్యవసాయానికి కీలకం. దురదృష్టవశాత్తూ ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శిస్తోంది. ఈ బిల్లు అధికంగా కేంద్రీకృతమైన, కార్పొరేట్ ఆధారిత నియంత్రణ వ్యవస్థను తీసుకువస్తుంది. ఇది రైతు-కేంద్రిత రక్షణలను బలహీనపరచి, జీవ వైవిధ్య పరిరక్షణ మరియు రైతుల హక్కుల ప్రస్తుత చట్టపరమైన నిర్మాణాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఫలితంగా పారంపర్య విత్తనాలు, ప్రభుత్వ సంస్థలు, సాంప్రదాయ విత్తన వ్యవస్థలు పక్కన పడే అవకాశముంది అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చల్ల నారాయణరెడ్డి, రైతు నాయకులు బి ఎలేషా,వి.రాము, ముత్తయ్య, యాదగిరి, సిపిఎం పార్టీ నాయకురాలు అండాలు, అంజమ్మ,పద్మ,సత్తెమ్మ,లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.






## బీసీ స్టడీ సర్కిల్లో ఉచిత ఐఈఎల్టీఎస్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిగ్రీ పాసైన విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేందుకు కీలకమైన ఐఈఎల్టీఎస్ శిక్షణకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. విదేశాలలో వున్న అత్యున్నత విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవకాశాలను విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్ షిప్ లు పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయబడును. ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలను ఐఈఎల్టిస్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుంది. పైన తెలుపబడిన అవగాహన కార్యక్రమాలకు ఐల్స్ శిక్షణ తరగతులుకు హాజరు అవ్వుటకు ఆసక్తి వున్న గ్రాడ్యుయేషన్ (ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్) ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు టిజి బిసి స్టడీ సర్కిల్ వెబ్సైట్ ద్వారా ఈ నెల 21 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఖమ్మంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న బిసి స్టడీ సర్కిల్ లో సంప్రదించాలని బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ గోనె శ్రీలత కోరారు. ఇతర వివరాలకు 608742- 227427, 9441931359,9652161850,9059793456, ఈ నెంబర్లో సంప్రదించవలెనని తెలిపారు.

## పైనంపల్లిలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి జ్ఞానరత్నం విస్తృత ప్రచారం

**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామ పంచాయతీలో బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు సూరెపల్లి జ్ఞాన రత్నం ప్రచారంలో దూసుకుపోతు న్నారుతనకు కేటాయించిన రిమోట్ కంట్రోల్ గుర్తు తో గ్రామం లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పంచిగా ఒక్క ఆకాశం కల్పించాలని రిమోట్ కంట్రోల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య

## అన్ని మండల కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8 :** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.మొదటి దశ ఎన్నికలు నిర్వహించనున్న గుమ్మడిదల, హత్నూర ,కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాలల్లో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయాలని కోరారు.అదే విధంగా రెండవ దశలో ఎన్నికలు జరగనున్న అందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్ పల్లి, జహీరాబాద్ మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు డిసెంబర్ 10 నుండి 12 వ తేదీలోపు సంబంధిత మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.మూడవ దశ ఎన్నికలు జరగనున్న కల్హేర్, కంగిటి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలనికలెక్టర్ సూచించారు. ఆయా ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో నిర్ణీత తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి





## :జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8:** ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని, పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవం తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.సదాశివపేట మండలం మద్దికుంట చౌరస్తాలోని కింగ్స్ ఫంక్షన్ హాల్ లో మొదటి దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి కీలకమైన పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ నిర్ణీత సమయంలోపు డిస్ట్రిబ్యూషన్సెంటర్లకు చేరుకుని, పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు జాబితాను అనుసరిస్తూ ఓటర్లను నిర్ధారించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలాన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికిఅనుమతించా లన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్బుక్ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచు కోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలాచూడాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి,తహసిల్దార్ బాల్ రాజ్, ఎంపీడీవో లక్ష్మి, ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మొదటి దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సంగారెడ్డి మండలాల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు.



## విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

### జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8:** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఉద్బోధించారు.సోమవారం కలెక్టర్ సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కాలేజీలోని విద్యా, మౌలిక వసతుల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కాలేజీ ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, కోర్సుల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు.కాలేజీ మొత్తం విస్తీర్ణం, విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న కోర్సులు, రోజు వారి హాజరు, బోధన విధానం తదితర వివరాలను కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం క్లాస్‌రూమ్‌లలోకి వెళ్లి బోధనా ప్రక్రియ ఎలా సాగుతోంది, సిలబస్ పూర్తయిందా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కాలేజీకి హాస్టల్ వసతి ఉంటే మరింత మంది విద్యార్థులు కళాశాలలో చేరే అవకాశముందని కళాశాల సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ హాస్టల్ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులందరికీ తమకంటూ ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలగా, క్రమశిక్షణతో చదివితే, తప్పకుండా ఉన్నత స్థాయికి ఎదగ వచ్చన్నారు. విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అన్నారు. ప్రతి అవకాశం వినియోగించుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భనలో తహసిల్దార్ బాల్ రాజ్ ,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

### కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ నూతన కార్యవర్గానికి గాదె శివ అభినందనలు

### బండి రమేష్ సారథ్యంలో అభివృద్ధికి హామీ

### త్వరలో ఇన్‌చార్జిని కలవనున్న కమిటీ సభ్యులు



**కూకట్‌పల్లి, డిసెంబర్ 08 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ అన్నారు. కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మినేని వికాస్, జనరల్ సెక్రటరీ డి.వి.ఎస్ రాజు, అసోసియేషన్ సలహాదారు వి.వి రావులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గాదె శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ సూచనలతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీనిపై స్పందించిన అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బండి రమేష్ సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే అసోసియేషన్ కమిటీ సభ్యులంతా బండి రమేష్‌ను కలవనున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.





## మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ దేవస్థాన కమిటీ కొత్త అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్

### శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ మినీ మేడారం సమ్మక్క%-%సారలమ్మ దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి సమ్మక్క సారల దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడు అల్లం రమేష్ యాదవ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాయ రాజయ్య, కిరణ్, మాయ బాలనర్సయ్య, సుధాకర్, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అల్లం రమేష్ యాదవ్ దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఈ నెల 10 న ఐడిపిఎల్ వర్కర్స్ కోపరేటివ్ హౌజింగ్ సొసైటీ: భగత్ సింగ్ నగర్ సొసైటీ ఎన్నికలు

### కాలనీలో జోరందుకున్న ఎన్నికల ప్రచారం

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 08 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్బి కాలనీ డివిజన్లోని భగత్ సింగ్ నగర్ కాలనీ (ఐడీపీఎల్ వర్కర్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్–టీబీసీ 259) సొసైటీ ఎన్నికలు ఈనెల 10న జరుగనున్నాయి. భగత్ సింగ్ నగర్ కాలనీ పేజ్–1 ఫేజ్–2, బాచుపల్లిలోని వెంచర్–2లో నివసిస్తున్న 474 మంది సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. సొసైటీలో 9 మంది డైరెక్టర్ల ఎన్నిక కోసం రెండు ప్యానల్ లతో పాటు ఒక స్వతంత్ర అభ్యర్థి కలిపి 15 మంది బరిలో నిలిచారు. జనరల్ కేటగిరిలో 6, ఉమెన్స్ కేటగిరిలో 2, ఎస్సీ కేటగిరిలో 1 డైరెక్టర్లుగా ఎన్నిక కానున్నారు. ఎన్నికలలో గెలిచిన డైరెక్టర్లలో ఒకరు అధ్యక్షుడిగా, ఒకరు ప్రధాన కార్యదర్శిగా, ఒకరు ఉపాధ్యక్షుడిగా, ఒకరు కోశాధికారిగా, మిగిలిన ఐదుగురు డైరెక్టర్లుగా పనిచేస్తారు. సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ల పదవుల కోసం భగత్ సింగ్ లెగసీ %ఔ% ప్రోగ్రెస్ ప్యానెల్ 9 మంది, కొండా రెడ్డి ప్యానల్లో 5 మంది, స్వతంత్రులుగా ఒకరు పోటీ పడుతున్నారు. ఇందులో భగత్ సింగ్ లెగసీ %ఔ% ప్రోగ్రెస్ ప్యానెల్ ఉమెన్స్ కేటగిరిలో 2, ఎస్సీ కేటగిరిలో 1 డైరెక్టర్లుగా పోటీ లేకుండా ఏకగ్రీవం అయ్యారు. జనరల్ కేటగిరి ఎన్నికల్లో డైరెక్టర్లుగా విజయం సాధించేందుకు బరిలో నిలిచిన అభ్యర్థులు జోరుగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పకడ్బందీగా సొసైటీ ఎన్నికలు భగత్ సింగ్ నగర్ కాలనీ సొసైటీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఎలక్షన్ ఆఫీసర్ నాగలింగ చారి తెలిపారు. ఈనెల 10న భగత్ సింగ్ నగర్ కాలనీ ఫేజ్–1లోని సొసైటీ ఆఫీస్ లో ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటు వేయడానికి సొసైటీ సభ్యత్వ రసీదు, ఆధార్ ఓటరు కార్డు ఇతర గుర్తింపు కార్డు తప్పకుండా తీసుకురావాలన్నారు. జనరల్ అభ్యర్థులకు తెల్ల బ్యాలెట్ పేపర్, ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. సొసైటీ నిబంధనల ప్రకారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అతిథుల కోసం నోరూరించే వంటకాలు

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన అతిథులకు విందు భోజనం

తాజ్ హోటల్స్ ఆధ్వర్యంలో వంటకాల తయారీ, ఏర్పాట్లు

తెలంగాణ సంప్రదాయ వంటకాలతో పాటు పాశ్చాత్య రుచులు

హైదరాబాదీ బిర్యానీ, సకినాలు, ఖుబానీ కా మీఠా ప్రధాన ఆకర్షణ

అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశుభ్రతకు పెద్దపీట



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన దేశ, విదేశీ అతిథులకు రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన విందు ఏర్పాటు చేసింది. తెలంగాణ సంప్రదాయ ఆతిథ్యాన్ని చాటిచెప్పేలా, ప్రముఖ తాజ్ హోటల్స్ ఆధ్వర్యంలో నోరూరించే వంటకాలను సిద్ధం చేశారు. స్థానిక రుచులతో పాటు అంతర్జాతీయ వంటకాలను మేళవించి ప్రత్యేక మెనూను రూపొందించారు. ఈ విందులో తెలంగాణ వంటకాలకు పెద్దపీట వేశారు. హైదరాబాదీ దమ్ బిర్యానీ, మటన్ కర్రీ, ఖుబానీ కా మీఠా వంటి వంటకాలతో పాటు, విదేశీ అతిథులను దృష్టిలో ఉంచుకుని గ్రిల్డ్ ఫిష్, రోస్ట్ చికెన్ వంటి పాశ్చాత్య వంటకాలను కూడా మెనూలో చేర్చారు. భోజనంతో పాటు అల్పాహారం, స్నాక్స్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సకినాలు, ఇప్పపువ్వు లడ్డూ, ఉస్మానియా బిస్కెట్లు వంటి తెలంగాణ చిరుతిళ్లను ప్రత్యేకంగా అందించారు. పండ్లతో అక్కడికక్కడే కోల్డ్ ప్రెస్ జ్యూస్‌లు తయారు చేసి సర్వ్ చేశారు. ఈ ఏర్పాట్ల కోసం తాజ్ హోటల్స్‌కు చెందిన 450 మంది సిబ్బంది బృందం వారం రోజుల ముందు నుంచే సన్నద్ధమైంది. తాజ్ హోటల్స్ ఎగ్జిక్యూటివ్ షెఫ్ గణేశ్ మాట్లాడుతూ, "అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలు పాటిస్తూ పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో వంటకాలను సిద్ధం చేశాం. అతిథుల కోసం అన్ని పదార్థాలను అక్కడికక్కడే తాజాగా వండి వడ్డించాం" అని వివరించారు. తెలంగాణ సంప్రదాయ, ఆధునిక రుచుల మేళవింపుతో కూడిన ఈ విందు అతిథులను ఎంతగానో ఆకట్టుకుంది.





## వ్యక్తులు శాశ్వతం కాదు, పదవులు శాశ్వతం కాదు, మనం చేసే అభివృద్దే శాశ్వతం

**పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి, పార్టీలకతీతంగా అందరికి సహాయం చేసే గుణం ఉండాలి**

**ఎన్నికలప్పుడే పార్టీలు ఎన్నికల తర్వాత అభివృద్ధి, సహాయం: కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**గట్టుప్పల్, డిసెంబర్ 08( ప్రభాత సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రచార సరళిని పరిశీలించడానికి వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు చండూరు మండలం లోని పలు గ్రామాల ప్రజలు... స్థానిక రాజకీయ సమీకారణాలలో భాగంగా మిత్రపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డ్ మెంబెర్లను గెలిపించాలని కోరారు.. గట్టుప్పల్ మండలం తో పాటు చండూర్ మండలం లోని పలు గ్రామాలలో పర్యటించి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశాలు నిర్వహించారు.. అందరూ సమన్వయంతో సమిష్టిగా కృషిచేసి సర్పంచులను వార్డ్ మెంబర్లను గెలిపించుకోవాలని కార్యకర్తలకు,





ప్రజలకు పిలుపునిచ్చారు... స్వాతంత్రం వచ్చిన నాటినుండి ఇప్పటివరకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 31 సబ్ స్టేషన్లు వస్తే... ఈ రెండు సంవత్సరాల్లోని 24 సబ్ స్టేషన్లు తీసుకొచ్చామని అన్నారు. గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పే విధంగా తాగుడుకు బానిసలు కాకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వైన్ షాపులను ఒంటిగంట తర్వాతే తెరిచే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.. రాబోయే కాలంలో చర్లగూడెం రిజర్వాయర్ పనులు పూర్తి చేసుకొని నియోజకవర్గంలో మొత్తం సస్యశ్యామలం చేసుకుంటామని అన్నారు... ఎన్నికలప్పుడే పార్టీలు అని ఎన్నికలు అయిపోయాక పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుని, ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేసుకోవాలన్నారు... నేను ఓట్ల కోసం పనిచేసే మనిషిని కాదని ప్రజల కోసం పనిచేసే మనిషినని మునుగోడు నియోజకవర్గానికి 60 కోట్ల రూపాయల విద్యుత్ అభివృద్ధి నిధులు తీసుకొచ్చానని గుర్తు చేశారు...

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయి

- బాలానగర్ లో ఉన్న పీహెచ్సీ ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ప్రజల మీద రుద్దితే ఊరుకోం
- బీసీలకు మొదటి ద్రోహి బిజెపి రెండవ ద్రోహి కాంగ్రెస్
- ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత






**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం లో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నేడు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. మొదటగా వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బాలానగర్ లోని పీహెచ్సీ ఆసుపత్రిని సందర్శించి అక్కడ వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సరైన సదుపాయాలు లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని అదేవిధంగా సొంత భవనంతో పాటు అధునాతన పరికరాలు ఎంతైనా అవసరం ఉందని అన్నారు. కెపిహెచ్బి లోని రమ్య గ్రౌండ్స్ వద్ద ఉన్న పాఠశాల పనులను పరిశీలించారు. గతంలో నిర్మాణం ప్రారంభమైన మధ్యలోనే ఆగిపోవడంతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులు ఎంఐజి నివాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాల పైన ఫిర్యాదు చేయడంతో పాటు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి జరిగింది అని అనుకున్నానే కానీ ఇక్కడ ఎక్కడ చూసినా సమస్యలే తాండవిస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేసింది ఏమీ లేదని పేదల సమస్యలు పరిష్కారమే కాలేదని అన్నారు. ప్రస్తుతం పార్టీలో జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎమ్మెల్యేలు అందరూ బంగారు తెలంగాణ టీం వారిని వీరందరూ కలిసి ఉద్యమం చేసి పార్టీలో కొనసాగుతున్న వారిని అనగదొక్కి పైకి వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాలను తొలగించి వాటిని మరల గాంధీ భవానికే పంపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లిగా చిత్రీకరిస్తూ ప్రజలకు పైన రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వీటిని తప్పనిసరిగా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.




## మియాపూర్‌లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా... రూ.600 కోట్ల విలువైన భూమికి ఫెన్సింగ్

మియాపూర్‌లో రూ.600 కోట్ల విలువైన 5 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

చెరువు కట్టపై నిర్మించిన 18 అక్రమ షట్టర్లను కూల్చివేసిన అధికారులు

తప్పుడు సర్వే నంబర్‌తో భూమి కబ్జాకు యత్నించిన కేటుగాళ్లు

ప్రజావాణికి అందిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా

భూమికి ఫెన్సింగ్ వేసి, చెరువు కబ్జా యత్నాన్ని అడ్డుకున్న హైడ్రా

నగరంలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూముల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ పరిధిలోని మక్తామహబూబ్‌పేటలో సుమారు రూ.600 కోట్ల విలువైన 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సోమవారం స్వాధీనం చేసుకుంది. ఈ భూమిని ఆనుకుని ఉన్న మరో 5 ఎకరాల చెరువును కబ్జా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కూడా సమర్థంగా అడ్డుకుంది. మియాపూర్ – బాచుపల్లి ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న మక్తామహబూబ్‌పేట చెరువు కట్టపై అక్రమంగా నిర్మించిన 18 షట్టర్లను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఈ దుకాణాల వెనుక ప్రైవేటు బస్సుల పార్కింగ్ కోసం ఉపయోగిస్తున్న స్థలాన్ని కూడా ఖాళీ చేయించారు. మియాపూర్ సర్వే నంబర్ 39లోని చెరువు కట్టతో పాటు, గతంలో మైనింగ్ లీజుకు ఇచ్చిన సర్వే నంబర్ 44/5లో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని స్థానికులు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. ప్రజావాణికి అందిన ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు బడాబాబుల అండతో కూన సత్యంగౌడ్, బండారి అశోక్ ముదిరాజ్ అనే వ్యక్తులు ఈ కబ్జాకు పాల్పడినట్లు గుర్తించారు. మైనింగ్‌కు కేటాయించిన సర్వే నంబర్ 44/5 స్థానంలో, 44/4 అనే తప్పుడు సర్వే నంబర్‌ను సృష్టించి ఈ ఐదెకరాల భూమిని ఆక్రమించుకున్నట్లు తేలింది. ఇక్కడ ఒక కార్ వాషింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, దాని ముసుగులో మొత్తం భూమిని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమ కట్టడాల ద్వారా భారీగా ఆదాయం పొందుతున్నట్లు కూడా అధికారులు గుర్తించారు. 18 షట్టర్ల నుంచి నెలకు రూ.9 లక్షలు, ప్రైవేటు బస్సుల పార్కింగ్ ద్వారా మరో రూ.8 లక్షల చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.




# గ్లోబల్ సమ్మిట్ పైనే ఆశలన్నీ

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ – 2025 కోసం రేవంత్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భారీ సంఖ్యలో విదేశీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యాపార దిగ్గజాలు వస్తున్న సమ్మిట్‌కు ఎలాంటి అవంతరాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ భవితవ్యాన్ని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని ప్రపంచ పటంలో సగర్వంగా నిలిపేందుకు ఉద్దేశించిన ఈ సమావేశానికి కేవలం రెండు రోజుల టైం మాత్రమే ఉంది.**

రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటో దాదాపు వంద ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో ఈ గ్లోబల్ సమ్మిట్‌కు ముస్తాబు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రోగ్రామ్‌లో 20247 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రత్యేక విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో కూర్చొని తుది మెరుగులు దిద్దుతున్నారు. గ్లోబల్ సమ్మిట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ సంఖ్యలో వివీఐపీలు రానున్నారు. అందుకు తగ్గట్టుగానే అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ ఆశలతో ఏర్పాటు చేస్తున్న సమ్మిట్‌కు 40కుపైగా దేశాల నుంచి దాదాపు 15వందల మంది విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారు. వీరిలో చాలా మంది ఐటీ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన వాళ్లు, గూగుల్, అమెజాన్, ఇలా ప్రపంచంలోనే టాప్ కంపెనీల నుంచి వస్తున్నారు. ఫార్మా బ్యాంకింగ్, ఎడ్యుకేషన్, రంగాలకు చెందిన వాళ్లు కూడా సమావేశానికి హాజరవుతున్నారు. అందుకే ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వానికే కాకుండా మిగతా రాష్ట్రాలు కూడా ఆసక్తిగా చూస్తున్నాయి. ఇందులో పలువురు ముఖ్యమంత్రులు కూడా పాల్గొంటారని చెబుతున్నారు. డిసెంబర్ 8 అంటే సోమవారం మధ్యాహ్నాం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ప్రారంభమవుతుంది. ఇందులో బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. బయోకాన్ చైర్‌పర్శన్ కిరణ్ మజుందార్‌షా, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ కె. బెరి, 2025 మిస్‌వ వరల్డ్ సుచతా చువాంగ్ శ్రీ, ట్రంప్ మీడియా టెక్నాలజీ గ్రూప్ సీఈవో ఎరిక్ స్వైడర్ మొదటి రోజు వేదికపై కనిపించనున్నారు. వర్చువల్‌గా మైక్రోసాఫ్ట్ ఛైర్మ్ అండ్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, వరల్డ్‌బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బగ్గా లాంటి దిగ్గజాలు సమావేశంలో ప్రసంగిస్తారు. సినీ, క్రీడా ప్రముఖులు కూడా ఈ సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, నటులు రితేస్ దేశ్‌ముఖ్, రిషబ్ శెట్టి కూడా వస్తున్నారు. 26 ప్యానల్ డిస్కషన్స్ జరుగుతాయి. ఇందులో కాలుష్యరహిత ఇంధనం, గ్రీన్ మొబిలిటీ, గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా తెలంగాణ, ఏరోస్పేస్, డిఫెన్స్, గిగ్ ఎకానమీ, మూసీ నది పునరుద్ధరణ, ఒలింపిక్స్, సాంస్కృతిక, పర్యాటకం లాంటి అంశాలు చాలానే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉన్నందున ప్రధానమంత్రి ఈ సదస్సుకు రావడం లేదని తెలుస్తోంది. వందేమాతరంపై డిస్కషన్ ఉన్నందున ఎంపీలు కూడా వచ్చేది అనుమానంగానే ఉంది. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ సంఖ్యలో ప్రతినిధులు వస్తున్నందున కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేశారు. దీన్ని సీనియర్ ఐఏఎస్ అధికారులు సబ్యసాచిఘోష్, జయేష్ రంజన, కృష్ణ భాస్కర్ సహా ఐఎస్‌బీ నిపుణులు పర్యవేక్షిస్తున్నారు. ఎప్పుడు ఏ కార్యక్రమం జరగాలని, ఎలాంటి అంశాలు ప్రస్తావించాలి, ప్రభుత్వ ప్రయార్టీలు ఏంటనే విషయాన్ని చర్చించి పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ వార్ రూమ్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లీడ్ చేస్తున్నారు. ఆదివారం నాటికి పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. అప్పటికి ఏమైనా లోపాలు తలెత్తితే సరి చేసేందుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సదస్సు జరుగుతున్న ఫ్యూచర్ సిటీలో భవిష్యత్ ఎలా ఉంటుందో స్పష్టంగా చెబుతోంది ప్రభుత్వం. వంద శాతం అండర్ గ్రౌండ్ ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది. నిరంతరాయంగా ఎంత ఇంటర్నెట్ కావాలన్నా అందించబోతోంది. ఒకేసారి పదివేల మంది వైఫై వినియోగించుకునేలా సదుపాయం కల్పించింది. ఇంటర్నెట్ కమ్యూనికేషన్ కోసం ప్రత్యేకంగా ఎక్కడికక్కడ క్యూఆర్ కోడ్ ఆధారిత లాగిన్స్ సౌకర్యాన్ని సిద్ధం చేసింది. గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఎక్కడ కూర్చున్నా సరే కార్యక్రమాలు తెలుసుకునేందుకు వీలుగా భారీ స్థాయిలో ఎల్ఈడీ స్క్రీన్‌లు సిద్ధం చేశారు. మరికొన్ని స్క్రీన్‌లపై తెలంగాణ రైజింగ్‌కు సంబంధించిన సమాచారం కంటిన్యూగా ప్రసారం అవుతుంది. విద్యుత్ కూడా అంతరాయం లేకుండా అందించేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. సమావేశ పరిసర ప్రాంతాల్లో భూగర్భ కేబుళ్ల ద్వారా నిరంతరాయంగా విద్యుత్ అందిస్తారు. 315 కేవీ సామర్థ్యం ఉన్న మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ సిద్ధంగా ఉంది. ప్రాంగణంలో ఉన్న 8 వేదికల్లో 3,000 టన్నుల సామర్థ్యంతో కూడిన ఏసీ మెషిన్స్ ఫిట్ చ్తేరు. మొత్తంగా సుమారు 5 వేల మంది సమ్మిట్‌కు హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. మూడంచెల భద్రత కల్పిస్తున్నారు. వెయ్యికిపైగా సీసీ కెమెరాలు అమర్చి సెంట్రల్ పోలీస్ కంట్రోల్‌రూంకు అటాచ్ చేశారు. లాఅండ్ ఆర్డర్ కోసం 1,500 మంది పోలీసులు, వెయ్యి మంది ట్రాఫిక్ నియంత్రణకే ఉంటారు.



# ఫ్యూచర్ సిటీకి గ్లోబల్ టచ్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్‌సిటీ'కి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. రంగారెడ్డి జిల్లాలో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్‌సిటీ'కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, భారీ అంచనాలతో రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట– ముచ్చర్ల పరిధిలో దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్‌సిటీని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. మరిన్ని దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా ఈ గ్లోబల్ సమిట్‌ను ఈ భావినగరిలోనే ఏర్పాటు చేసింది. ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి అత్యున్నత స్థాయి ప్రతినిధులు ఇక్కడికి రానున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తరువాత, ఐటీ రంగం రాకతో సైబరాబాద్ మూడో నగరంగా ఎలా ఏర్పడిందో.. ఇప్పుడు అదే స్థాయిలో నాలుగో నగరంగా ఈ ఫ్యూచర్‌సిటీని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాంతంలో నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు వీలుగా ప్రత్యేకంగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ భావినగరంలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పించనున్నారు. ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాలు నిర్మాణంలో ఉండగా.. త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ విశ్వవిద్యాలయం, వాటికి అనుబంధంగా పరిశోధన, ఇంక్యుబేషన్ కేంద్రాలు రాబోతున్నాయి. వీటితో పాటు పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఫార్మా సంస్థలు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల కార్యకలాపాలు, అలాగే వారాంతపు ఆటవిడుపు కోసం గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.ఫ్యూచర్‌సిటీ స్థానం, కనెక్టివిటీ గురించి చూస్తే ఇది 56 గ్రామాలు, 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మితమవుతుంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వెంట రావిర్యాల మీదుగా ఈ నగరానికి సుమారు 40 కి.మీ. దూరం ఉంటుంది. ఇక్కడికి మెరుగైన రవాణా సౌకర్యం కోసం కొత్తగా 41 కి.మీ. మేర గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు. అదేవిధంగా శ్రీశైలం జాతీయ రహదారి మార్గంలో తుక్కుగూడ నుంచి కేవలం 20 కి.మీ. దూరంలోనే ఈ ఫ్యూచర్‌సిటీ ఉంది. గ్లోబల్ సమిట్ వేదికను మీర్‌ఖాన్‌పేటలోని అమెజాన్ డేటా కేంద్రం కంటే ముందే ఏర్పాటు చేశారు. ఈ వేదిక శంషాబాద్ విమానాశ్రయం నుంచి కేవలం 33 కి.మీ. దూరంలో ఉండగా.. ప్రయాణ సమయం సుమారు 45 నిమిషాలు. అయితే, హైదరాబాద్ నగరం నుంచి (పీవీ ఎక్స్‌ప్రెస్ వే మీదుగా) వెళ్లడానికి గంటకు పైగా, ఎంజీబీఎస్ నుంచి బస్సులో సుమారు గంటన్నర సమయం పడుతుంది.

**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర సరిహ ద్దుల్లో ఉన్న 15 చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో అక్రమంగా ధాన్యం రవాణా దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. అధికారుల నిర్లక్ష్యం రాష్ట్ర రైతన్న పాలిట శాపంగా మారుతోంది. ఇతర రాష్ట్రా ల నుంచి ధాన్యం తరలి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో యథేచ్ఛగా అక్రమ ధాన్యం దందా కొనసాగుతోంది.ఒకటి, రెండుసార్లు అక్రమంగా వస్తున్న వరిధాన్యం**



# యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా

**లారీలను పట్టుకున్నప్పటికీ.. ముడుపుల బాగోతంతో చాలావరకు చూసీ చూడనట్లు గానే వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

అంతేకాకుండా ధాన్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు సివిల్ సప్లయ్ శాఖ రాష్ట్రంలోని 17 జిల్లాలలో 56 ఇంటర్నల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, వాటిలో సీసీ కెమెరాలతో పాటు ఆకస్మిక తనీఖిలుంటాయని చెప్పినా.. ఆచరణ లేదనే విమర్శలు ఉన్నాయి. వానాకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 159.15 లక్ష ల టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.ఈ ధాన్యంలో 75 లక్షల టన్నులను ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా సేకరించనున్నట్లు ప్రకటించింది. అందులోనూ 53 లక్షల టన్నులకు ఎఫ్‌సీఐ ద్వారా మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2,389, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 చొప్పున మద్దతు ధరకు కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా మరో రూ.500 బోనస్ రూపంలో అందిస్తుంది.రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వల్ల దిగుబడి తగ్గింది. రాష్ట్రంలోని రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు తగ్గిపోయాయి. దీంతో తెలంగాణకు చెందిన మిల్లర్లు, వ్యాపారుల కన్ను పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలపై పడింది. ఆయా రాష్ట్రాల్లో దళారులను పెట్టుకుని.. వరిధాన్యం కొనుగోలు చేసి.. ఇక్కడికి అక్రమంగా తరలిస్తున్నారు. అయితే ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. తాజాగా కర్ణాటక, ఏపీ నుంచి ధాన్యం లోడుతో రాష్ట్రానికి వచ్చిన లారీలు పట్టుబడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ వడ్ల రవా ణా అరికట్టేందుకు రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 56 ఇంటర్–స్టేట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలతో సర్వేలెన్స్ ఏర్పా టు చేసి, ఆకస్మిక తనిఖీలు చేస్తూ కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అగ్రిక ల్చర్, మార్కెటింగ్, కోఆపరేటివ్, పోలీసు శాఖల సమన్వయంతో ధాన్యం సేకరణ ప్ర క్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెబుతున్నారు. అ యితే కర్ణాటక ధాన్యం లారీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ– కర్ణాటక రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతమైన కృష్ణ వాసునగర్ చెక్‌పోస్టు వద్ద ఇటీవలనే అర్ధరాత్రి ఏడు ధాన్యం లారీలు రాగా ఒక లారీనే మాగనూరు పోలీసులు నల్లగట్టు సమీపంలో పట్టుకొన్నారు. దాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులకు సమాచారం అందించారు. ఆ అధికారులు మరుసటి రోజు వరిధాన్యం లోడును పరిశీలించి, ఎలాంటి చర్యలూ తీసుకోకుండానే కర్ణాటక పంపించారు. రాష్ట్రంలో రావాణాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సరిహద్దుల్లో 15 చెక్ పోస్టులు ఉండేవి. వాటిని తొలగించడం, సివిల్ సప్లయి అధికారులు సైతం ఏర్పాటు చేశామన్న ఇంటర్ స్టేట్ చెక్ పోస్టుల్లో సిబ్బంది పర్యవేక్షణ లో పించడం, కొన్ని చెక్ పోస్టుల్లో సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతోనే కర్ణాటక, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం ధాన్యం వస్తున్నట్లు సమాచారం.సన్నధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ ఇవ్వడంతోనే ఇతర రాష్ట్రాల రైతులు తెలంగాణకు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. నిత్యం చెక్ పోస్టులపై మానిటరింగ్ చేయాల్సిన రాష్ట్ర ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సైతం చోద్యం కారణంగా యథేచ్ఛగా ధాన్యం తెలంగాణకు వస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ ఉన్నతాధికారులు స్పందించి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఏపీ నుంచి ధాన్యం తెలంగాణకు రాకుం డా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో వాడపల్లి, సాగర్ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయినప్పటికీ అక్రమ రవాణా ఆగడం లేదు. మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామ సమీపంలో బుధవారం రాత్రి సమయంలో 11 లారీలను పట్టుకుని పోలీసులు కేసులు నమోదు చేశారు. అదే సమయంలో మరికొన్నింటిని వదిలేశారనే విమర్శలు వస్తు న్నాయి. గత యాసంగిలోనూ వాడపల్లి అం తర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఏపీ నుంచి వచ్చిన 7 ధాన్యం లారీలను సీజ్ చేశారు. ఇప్పుడు మ ళ్లీ వానాకాలంలో పునరావృతమవుతోంది. ఏపీ నుంచి వచ్చిన ఎనిమిది లారీలను ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కట్టుకాసారం రైతులు గత సోమవారం పట్టుకున్నారు. గతేడాది కూడా వందలాది వరిధాన్యం లారీలు ఏపీ నుంచి కట్టుకాసారం మీదుగా తెలంగాణకు వచ్చాయి. పోలీసులు, సంబంధిత అధికారులకు సమాచారం అందించినా పెద్దగా ఫలితం లేకపోవడంతో.. నేరుగా రైతులే రంగంలోకి దిగి ఏపీ లారీలను అడ్డుకున్నారు.డ్రైవర్లు సమాధానం కూడా చెప్పకుండా లారీలను అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి చెక్ పోస్టులను నిత్యం పర్యవేక్షణ చేస్తూ అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తారా..? లేకుంటే నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తారా? అనేది చూడాలి మరి!

# సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత.. !!



ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ - గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది.

# వాళ్లకి సెటిల్ చెయ్ అన్నాడు..




'అఖండ 2' రిలీజ్ సమస్యల మధ్య బండ్ల గణేష్ మాట్లాడిన పాత వీడియో మళ్లీ వైరల్ అవుతోంది. ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే గణేష్, రామ్ చరణ్‌పై ఒక సంఘటనను గుర్తుచేశారు. గోవిందుడు అందరివాడేలే విడుదలకు ముందు భారీ బకాయిలతో ఇబ్బంది పడుతున్నప్పుడు, రామ్ చరణ్ తన రెమ్యూనరేషన్ కంటే ముందుగా "ముందు సినిమా రిలీజ్ అయ్యేలా చూసుకో, నా విషయం తర్వాత చూద్దాం" అంటూ ధైర్యం చెప్పాడని తెలిపారు. అఖండ 2 ఆర్థిక వివాదాలు నడుస్తున్న సమయంలో ఈ వీడియో వెలుగులోకి రావడంతో టాలీవుడ్‌లో పెద్ద చర్చకు దారితీసింది. టాలీవుడ్‌లో నిర్మాతగా, రాజకీయ కార్యకర్తగా, సోషల్ మీడియాలో తన బహిరంగ వ్యాఖ్యలతో ఎప్పుడూ హైలైట్ అవుతూ ఉండే పేరు బండ్ల గణేష్ . ఆయన మాట్లాడితే వివాదం రావడం సహజంగా మారిపోయింది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో చిత్రాల్లో నటించిన ఆయన 'గబ్బర్ సింగ్' ద్వారా స్టార్ ప్రొడ్యూసర్‌గా మారారు. ఆ తర్వాత చేసిన కొన్ని సినిమాలలో ఎదురైన సమస్యలు, ఆర్థిక వివాదాలు తరచూ ఆయన పేరును హాట్ టాపిక్‌గా మార్చాయి. తాజాగా 'అఖండ 2' సినిమా విడుదల సమస్యల నేపథ్యంలో బండ్ల గణేష్ చెప్పిన ఒక పాత సంఘటన మళ్లీ వైరల్ అవుతోంది. రామ్ చరణ్ గురించి ఆయన చెప్పిన సంగతులు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశం అయ్యాయి.ఇటీవల అఖండ 2 విడుదలకు గంట ముందు షోలు రద్దు కావడం, ప్రొడ్యూసర్స్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల సమస్యలు బయటపడటం సినీ పరిశ్రమను కుదిపేశాయి. చిన్న సినిమాలే కాకుండా స్టార్ హీరో బాలకృష్ణ చిత్రం ఇలాంటి సమస్యల్లో పడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా కాపీ ఇప్పటికే థియేటర్లకు చేరినా, సమస్యలన్నీ ఒక్కసారిగా చుట్టుముట్టడం చూసి ఇండస్ట్రీలో నిర్మాతలు ఎదుర్కొనే కష్టాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఇదే సమయంలో బండ్ల గణేష్ గతంలో ఓ ఇంటర్వ్యూలో రామ్ చరణ్ గురించి చెప్పిన సంఘటన హైలైట్ అయింది.



# నా పేరు చెప్పగానే నాగార్జున ఒప్పుకున్నారు


ఒకప్పుడు వరుస సినిమాలు, హిట్స్‌తో టాలీవుడ్‌లో టాప్ డైరెక్టర్ రేసులోకి దూసుకొచ్చారు వి.సముద్ర. టాలీవుడ్ యాంగ్రీ యంగ్‌మెన్ డాక్టర్ రాజశేఖర్ హీరోగా వచ్చిన సింహరాశి సినిమాతో దర్శకుడిగా పరిచయమైన సముద్ర.. తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకోవడంతో పాటు రాజశేఖర్‌కు తిరుగులేని హిట్ అందించారు. ఈ విజయంతో సముద్రకు అవకాశాలు క్యూకట్టాయి. ఆ తర్వాత శివరామరాజు, టైగర్ హరిశ్చంద్రప్రసాద్, సూర్యం, మహానంది, విజయదశమి, ఏవడైతే నాకెంటీ, అధినేత, పంచాక్షరి, సేవాకుడు తదితర చిత్రాలను తెరకెక్కించారు. కానీ దురదృష్టవశాత్తూ వీటిలో చాలా సినిమాలు డిజాస్టర్ కావడం, యంగ్ టాలెంట్ రాకతో వి.సముద్రని తెలుగునాట పట్టించుకునేవారే కరువయ్యారు. తెలుగులో వర్కవుట్ కాకపోవడంతో ఇతర ఇండస్ట్రీలపైనా వి సముద్ర దృష్టి సారించారు. దీనిలో భాగంగా కన్నడంలో దివంగత చిరంజీవి సర్జాగా హీరోగా రణం చిత్రాన్ని తీశారు. దర్శకుడిగానే కాకుండా రెయిన్ బో సినిమాలో నటుడిగానూ కనిపించారు. ఆ తర్వాత ఏ సినిమాకు దర్శకత్వం వహించడం కానీ, నటించడం కానీ చేయలేదు. అలా క్రమంగా సినీ పరిశ్రమకు దూరమయ్యారు వి సముద్ర. ఇటీవల వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న ఆయన తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ పంచాక్షరి సినిమా సమయంలో కింగ్ అక్కినేని నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సముద్ర. పంచాక్షరి సినిమా డీలే అయ్యిందని వార్తలు వచ్చాయి.. కానీ అది నిజం కాదు. ఆ అమ్మాయి అనుష్క అరుంధతి చేశాక ఎవరికీ చేయలేదు, డేట్స్ ఇవ్వలేదు. చంద్రకి (నాగార్జున పర్సనల్ మేకప్‌మెన్) మాట ఇచ్చింది. చంద్రకు ఇండస్ట్రీలో చాలామంది దర్శకులతో పరిచయాలు ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మ బ్యాచ్ మొత్తం పరిచయమే.. కృష్ణవంశీ, పూరీ ఇలా చాలామంది ఉన్నారు. అరేయ్ ఓరేయ్ అనుకునే బ్యాచ్ వీళ్లంతా. నేను నాగార్జున గారి డేట్స్ ట్రై చేసేవాడిని. నాగార్జున గారితో తిరిగేవాడిని, అప్పటికి చంద్రగారితో పరిచయం. ఏది ఉన్నా ఈయనతోనే కలిసేవాళ్లం. నేను డైరెక్టర్ అయ్యాక సినిమాలు చేస్తుండగా.. ఇప్పుడున్న వాళ్లు నా మాట వినరు, సముద్ర అయితే మంచోడు .. మాట వింటాడని నాగార్జున గారికి విషయం చెప్పాడు అని వి సముద్ర తెలిపారు. సముద్ర చాలా మంచోడు.. సముద్రని పెట్టుకోమని చంద్రకి నాగార్జున గారు చెప్పారు. అయితే సముద్రని ఒకసారి నన్ను కలవమను అని చెప్పారట. ఆ సమయంలో నాగార్జున.. కేడీ సినిమా షూటింగ్ గోవాలో జరుగుతోంది.

# ధనుష్ 100 కోట్ల మార్క్



బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్‌గా వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా 6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి.ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.

# థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం



టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2 విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.